క్లుప్తంగా

88 మందికి ఉచిత వైద్య సేవలు


రోగులకు వైద్య సేవలందిస్తున్న డాక్టర్ సుష్మ

గజపతినగరం: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం–2 పరిధిలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మ సుమారు 88 మందికి వైద్య సేవలందించారు. అనంతరం శిబిరానికి రాలేని రోగుల ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, ఏఎన్‌ఎం మంగమ్మ, ఆశాలు కనకరత్నం, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో పరిహారం జమ


ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న రైతులు

గజపతినగరం: గజపతినగరం బైపాస్ రోడ్డుకు సంబంధించి భూములు కోల్పోయిన రైతుల ఖాతాల్లో నష్టపరిహారం(నగదు) జమ కావడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్డులో 2 ఎకరాల 34సెంట్లు భూమిని సేకరించామని, అందుకు సంబంధించి రూ.92.67 లక్షలు బాధితుల ఖాతాల్లో జమ అయిందని తహసీల్దార్ ఎం.అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతులు శుక్రవారం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాధరావు, కర్రి రామునాయుడు తదితరులున్నారు.

వరి విత్తనాల పంపిణీ


విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

చీపురుపల్లి రూరల్: మండలంలోని రామలింగాపురం ఆర్‌బీకే వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు రైతులకు వరి విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతీ ప్యాకెట్‌పై రూ.300 రాయితీ అందిస్తోందన్నారు. ఏఓ సీహెచ్ రఘునాథ్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్‌కు సంబంధించి 1121 రకం విత్తనాలు 830 క్వింటాళ్లు, బీపీటీ 3291 రకం విత్తనాలు 113 క్వింటాళ్లు, బీపీటీ 5204 రకం విత్తనాలు(సాంబ) 25 క్వింటాళ్లకు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. అదేవిధంగా వందశాతం రాయితీపై కంది విత్తనాలు అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు రేవల్ల సత్తిబాబు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం


విద్యార్థిని లిఖితను సన్మానిస్తున్న స్నేహ సభ్యులు

శృంగవరపుకోట: పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మిడతాన లిఖితను స్నేహ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఏఎస్ వెంకటరావు, కార్యదర్శి ఎం.సుబ్బారావు, తదితరులు లిఖితతో పాటు ఆమె తల్లిదండ్రులను సన్మానించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంస్థ తరఫున ఏటా నగదు పురస్కారాలు అందజేస్తున్నట్లు చెప్పారు.

వెండి బిందె వితరణ


వెండి బిందె బహూకరిస్తున్న దాత ఉమామహేశ్వరరావు

చీపురుపల్లి: పట్టణానికి చెందిన సుబుద్ధి ఉమామహేశ్వరరావు, సీతారాణి దంపతులు కనక మహాలక్ష్మి అమ్మవారికి వెండి బిందెను శుక్రవారం బహూకరించారు. రూ.22 వేలు విలువైన 270 గ్రాములు వెండి బిందెను ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, వైస్ చైర్మన్ సూరు కుమార్ చేతులమీదుగా దేవస్థానం కార్యనిర్వాహక అధికారి జి.శ్రీనివాసరావుకు అందజేశారు.

ఉద్యోగాలకు 30మంది ఎంపిక

శృంగవరపుకోట: పట్టణంలోని వివేకానంద కళాశాలలో శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వివేకానంద విద్యా సంస్థల అధినేత సీహెచ్‌ఆర్‌కె ప్రసాద్ తెలిపారు. అరబిందో గ్రూపు కంపెనీ అయిన శ్రేయాస్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులకు నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలకు సుమారు 150 మంది హాజరుకాగా, వారిలో 30 మందిని కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేశారని ప్రిన్సిపాల్ ఎం.భాస్కర్ రావు చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

రూ.22.64 కోట్లతో 42 రహదారుల నిర్మాణం

- మంత్రి బొత్స సత్యనారాయణ
- పలు గ్రామాల్లో రహదారి నిర్మాణ పనుల పరిశీలన


గుర్ల: మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ, పక్కన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తదితరులు

మెరకముడిదాం: చీపురుపల్లి నియోజకవర్గంలో రూ.22.64 కోట్లతో 42 రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మెరకముడిదాం మండలం కొత్తకర్ర, సిరియాలపేట, సింగవరం గ్రామాల్లో ఇటీవల నిర్మించిన రహదారులను పరిశీలించారు. గర్భాం ప్రధాన రహదారి నుంచి కొత్తకర్ర, కొర్లాం మీదుగా బాడాం ప్రధాన రహదారి వరకూ, అలాగే కొత్తకర్ర, కొర్లాం రహదారి నుంచి సిరియాలపేట, కుంచుగుమడాం మీదుగా సింగవరం వరకు బీటీ రహదారుల నిర్మాణంతో పాటు మరో 5 రహదారుల నిర్మాణం పూర్తయినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన రహదారి పనులు కూడా పూర్తిచేస్తామన్నారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ రమేష్‌గుప్తా, ఈఈ కె.జి.జె.నాయుడు, డీఈ రమణమూర్తి, ఏఈ హరికృష్ణ, పార్టీ నాయకులు ఎస్.వి.రమణరాజు, ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, ఎంపీటీసీ జంపన సావిత్రి, జంపన శ్రీనివాసరావు, బూర్లె సురేష్‌కుమార్ ఉన్నారు.

త్వరితగతిన రహదారుల నిర్మాణం పూర్తిచేయాలి

చీపురుపల్లి రూరల్(గరివిడి): రహదారుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గరివిడి మండలం దువ్వాం, తోండ్రంగి గ్రామాల్లో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం పర్యటించారు. గరివిడి డీఎఫ్ఎస్ ప్రాంతం నుంచి దువ్వాం మీదగా తోండ్రంగి గ్రామం వరకు రూ.2 కోట్లతో చేపట్టిన బీటీరోడ్డు, సీసీరోడ్డు పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని తాగునీటి పైపులైన్ పాడైందని, అలాగే లోఓల్టేజీ సమస్య ఉందని దువ్వాం గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా.. ఆనయ వెంటనే సంబంధిత సిబ్బందితో మాట్లాడి ఆయా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు తోట స్వాతి, నేతేటి కృష్ణవేణి, పిల్ల బంగారులక్ష్మి, జమ్ము అమ్మన్న, నాయకులు తోటరవి, పిల్ల అప్పలనాయుడు, జమ్ము సతీష్, కేవీ సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన మీసాల విశ్వేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు, ఎలకల అప్పలనాయుడు, యడ్ల అప్పారావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం..

గుర్ల: వచ్చే ఏడాది జూన్ కల్లా పెనుబర్తి గ్రామంలో ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని పెనుబర్తి, చింతపల్లిపేట గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో నూతనంగా వేసిన బీటీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతీ గ్రామానికి బీటీ రోడ్డు వేస్తామన్నారు. సచివాలయాలనికి రూ.20 లక్షలు మంజూరు చేశామని, ఆ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానిక నేతలను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా.. ప్రస్తుతం గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు అదనంగా మరో ట్యాంకు నిర్మాణం చేపట్టి పూర్తిస్థాయిలో తాగునీరు అందిస్తామన్నారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, పార్టీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారు నాయుడు, తుమ్మగుంటి పరమేష్, అంబల్ల చిన్నారావు, రెడ్డి అచ్యుతరావు, ఆర్‌డీఓ అప్పారావు, ఎంపీడీఓ కల్యాణి, తహసీల్దార్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

- ఎంపీపీ పీరుబండి హైమావతి


విద్యార్థులకు మెడల్, ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ హైమావతి


వేపాడ: విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందచేస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు


దత్తిరాజేరు: మరడాం ఉన్నత పాఠశాలలో సన్మానాలు పొందిన విద్యార్థులతో డిప్యూటీ ఈఓ బ్రహ్మాజీ, ఉపాధ్యాయులు

గంట్యాడ: విద్య, వైద్యరంగాలకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. మండలంలోని లక్కిడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యరంగం అభివృద్ధికి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కోట్లాది రుపాయలు ఖర్చు చేస్తోందన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా తీర్చిదిద్దారని అన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న విద్యాకానుకలు తదితర పథకాలు అమలతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వర్రి నరసింహామూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి కృష్ణ, ఎంఈఓ విజయలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం ఎం.గ్రేస్ విజయలక్ష్మి, చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం «జగనన్న ఆణిముత్యాలు» కార్యక్రమాన్ని నిర్వహించారు. పదోతరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ ఎర్రా రామసత్యవతి, ఎంపీటీసీ పిల్లా లక్ష్మి చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: అన్ని రంగాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే ముందంజలో ఉన్నారని డిప్యూటీ ఈఓ బ్రహ్మాజీ అన్నారు. మండలంలోని మరడాం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బంగారాజు ఆధ్వర్యంలో «జగనన్న ఆణిముత్యాలు» కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. గడసాంలో హెచ్‌ఎం వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ వెంకటరావు పాల్గొని విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ప్రతి గడపలో సంక్షేమానందం


ఖాసాపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు
- ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

శృంగవరపుకోట: 'నాయనా..నువ్వు మా జగన్ బాబు గురించి అంతలా చెప్పక్కరలేదు. ఆ బాబు దయ వల్ల మాలాంటి ముసలోళ్లు, పిల్లలు, ఆడోళ్లు అంతా సుఖంగా ఉన్నాం. మళ్లీ ఆ బాబును ముఖ్యమంత్రిని చేస్తాం. మీ కష్టం మీరు పడండి. దేముడు తప్పక సాయం చేస్తాడు' అంటూ పలువురు వృద్ధులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై తమకున్న అభిమానాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వద్ద వెల్లబుచ్చారు. లక్కవరపుకోట మండలం ఖాసాపేట గ్రామంలో శుక్రవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో ఒక్కో కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. ప్రభుత్వ పనితీరుపై గ్రామస్తులంతా సంతృప్తిగా ఉన్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న చిన్న చిన్న సమ్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేశారు. మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతివ్వాలని కోరారు. భవిష్యత్‌తో మరింత మెరుగైన పాలన అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, స్టేట్ డైరెక్టర్ షేక్ మదీనా, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖాసిం, ఏఎంసీ డైరెక్టర్ కె.శ్రీను, నాయకులు కోళ్ల కృష్ణ, కొటాన ఈశ్వరరావు, కొటాన శోభ, సచివాలయ కన్వీనర్ సీహెచ్ వెంకటరావు, సీహెచ్ సుధారాణి, వెంకటేష్, జగ్గన్నదొర, జి.ఆదిత్య, విజయకుమార్, బి.శ్రీను, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుకల పంపిణీ


గురుకుల పాఠశాలలో విద్యాకానుక కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ శిరీష, తదితరులు

చీపురుపల్లి: జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష అన్నారు. పట్టణంలోని బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల, రామాంజనేయకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తోందన్నారు. వాటిని వినియోగించుకుని చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనపై అవగాహన


చీడివలసలో నిల్వనీటిని పారబోస్తున్న వైద్య సిబ్బంది

కొత్తవలస: మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి చీడివలస గ్రామంలో శుక్రవారం మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఇ.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బంది గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ప్రతీ శుక్రవారం డ్రైడేను పాటిద్దామని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను అంతం చేద్దామని నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓలు నర్సింహారావు, తిరుపతిరావు, ఈశ్వరరావు, ఆరోగ్య సహాయకులు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ కంటి వెలుగు' అవ్వాతాతలకు వరం


కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాల్మిక్ అధికారి అనుపమ

గంట్యాడ: అవ్వతాతల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎంపీటీసీ పాటుపురెడ్డి భవానీ, సర్పంచ్ వర్రి పాపునాయుడు అన్నారు. మండలంలోని పెదవేమలి గ్రామంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. కంటి సమస్యల పట్ల అలసత్వం వహించరాదని, సమస్యలను ప్రారంభంలో గుర్తించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కంటిచూపు కోల్పోతే జీవితం అంధకారం అవుతుందన్నారు. ఆప్తాల్మిక్ అధికారి అనుపమ అవ్వాతాతలకు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ అనితాకుమారి, ఏఎన్‌ఎం పార్వతి, ఆశవర్కర్లు సేవలందించారు.

అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యం

- వైఎస్సార్‌సీపీతోనే గ్రామస్వరాజ్యం
- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య


లోగిశలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతూ ముందుకు నడిపిస్తున్నారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని నెలివాడ గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని, రూ.17.50 లక్షలతో నిర్మించిన హెల్త్ వెల్‌నెస్ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.

నియోజకవర్గంలో రూ.17 కోట్లతో 30 పడకల ఆస్పత్రి భవనాన్ని 100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రతీ పల్లెకు తారురోడ్డు నిర్మాణంతో పాటు గజపతినగరంలో దశాబ్దాలుగా కలగా ఉన్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. కోట్టక్కి నుంచి గోట్లాం వరకు చేపట్టిన జాతీయ రహదారి 26 విస్తరణ పనులు తుది దశకు పనులు చేరుకున్నాయన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం దివాలాతీస్తుందని విమర్శించిన టీడీపీ నాయకులు అవే సంక్షేమ పథకాలను వారి మేనిఫెస్టోలో పెట్టారని, వారి మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మీసాల తులసీరాం, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, మాజీ ఎంపీపీ బండారు బంగారం, గ్రామ సర్పంచ్ తాళ్లపూడి కీర్తి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు తాళ్లపూడి అప్పలనాయుడు, కె.నాగమణి, నరేష్, ఉపసర్పంచ్ పురమనేని రాము, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వం

గజపతినగరం రూరల్: ప్రజలకు పాలన చేరువ చేయడంతో పాటు గ్రామస్వరాజ్య స్థాపనకు గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని లోగిశ, కెంగువ గ్రామాల్లో సచివాలయంతో పాటు రైతుభరోసా కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వచ్చి చేరుతున్నాయన్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల వద్దకే విత్తనాలు, ఎరువులు, ఇతర సేవలను అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతు సలహాసంఘం చైర్మన్ సామంతులు పైడిరాజు, మాజీ సర్పంచ్ లోగిశ అమ్మన్న, లోగిశ బంగారునాయుడు, మాజీ జెడ్పీటీసీ మక్కువ శ్రీధర్, జెడ్పీటీసీ తవుడు, పార్టీ మండల నాయకులు బి.త్రినాథరావు, మండల సురేష్, లెంక శ్రీనివాసరావు, లెంక గణేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు ఎమ్మెల్యే పరామర్శ


కొత్తవలస ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: ఉపాధి పనులకు వెళ్లి వస్తున్న సమయంలో ప్రమాదానికి గురై గాయపడిన వేతనదారులను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు. కొత్తవలస మండల కేంద్రం పరిధి చీపురువలకు చెందిన ఉపాధి కూలీలు మిందివలస అప్పలరాజు చెరువులో ఉపాధి పనులు ముగించుకుని ఆటోలో వస్తుండగా ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సుమారు 18 మంది గాయపడ్డారు. వారిని స్థానిక సంజీవని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు వెంటనే ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరాతీశారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, సర్పంచ్ మత్స రామస్వామి తదితరులు ఉన్నారు.

గడపగడపకూ సంక్షేమం


కొత్తఅగ్రహారంలో సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: గడపగడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని సచివాలయం–2 పరిధిలోని కొత్తఅగ్రహారం చెరువుగట్టు వద్ద ఉన్న కాలనీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఎలాంటి పైరవీలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇంకా అర్హత ఉండి పథకాలు పొందని వారు ఉంటే వలంటీర్ల ద్వారా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, ఇప్పిలి కృష్ణ, కోరుకొండ దాలయ్య, బలగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 516బీ అభివృద్ధికి మేం వ్యతిరేకం కాదు

- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు


మాట్లాడుతున్న బుద్ధరాజు రాంబాబు

లక్కవరపుకోట: అరకు–విశాఖపట్నం (516 బీ) జాతీయ రహదారి అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యతిరేకం కాదని, కాకపోతే భూములు కోల్పోయిన రైతులకు వంద శాతం పరిహారం ఇవ్వాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు అన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గాడి అప్పారావు అధ్యక్షతన మండల కేంద్రంలోని చెరుకు కాటా వద్ద జాతీయ రహదారి భూ నిర్వసితుల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధరాజు రాంబాబు మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టంలో ఉన్న నిబంధనలను అనుసరించి పరిహారం చెల్లించాలని, ఓపెన్ మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న ధరకు సమానంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రోడ్డుకు ఇరుపక్కల గల చిన్న చిన్న బడ్డీలు, చిరువ్యాపారులకు ప్రత్యామ్నయం చూపాలన్నారు. అనంతరం జాతీయ రహదారి భూ నిర్వాసితుల పోరాట కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్, కో కన్వీనర్‌గా చల్లా జగన్, గొంప కృష్ణమూర్తితో పాటు 13 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ, సీఐటీయూ మండల అధ్యక్షుడు తరిణి వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

జామి: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ శుక్రవారం పేదలకు అన్నసమరాధన నిర్వహిస్తారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ మాజీ చైర్మన్ కేసీజీఎఫ్ చిన్ని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదన్నారు. పేదలకు అన్నదానం చేయడంపై సంఘం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బి.శివప్రసాద్ దంపతులు, యిండుపూరి సుబ్బరాజు, వి.సంతోష్, ఐ.వై.సతీష్, గుప్తా పాల్గొన్నారు.